



# తృప్తి

- కోలపల్లి ఈశ్వర్

సెకండ్ సాటర్‌డే కావడంతో ఆఫీసు లేనందున, బయట ఎండ విపరీతంగా కాస్తున్నందున బయటకి ఎక్కడికీ వెళ్లకుండా రూమ్‌లోనే ఉండి నవల చదువుకుంటూ కూర్చున్నాను. సాధారణంగా సెలవు రోజుల్లో నేను రూములో ఉండను. ఏ రమేష్‌నో, శ్రీనునో వెంటేసుకుని సినిమాలకీ పోతుంటాను.

లేదంటే వాళ్లకి తోడు మరో ఇద్దర్ని జమచేసి రమేష్ వాళ్ల మేడమీది గదిలో చతుర్ముఖ పారాయణమైనా వెలగబెడుతుంటాను. కానీ విపరీతమైన ఎండ కారణంగా ఇవాళ ఇలా జరిగింది.

చదువుతున్న నవల చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉండడంవల్ల దానిలో పూర్తిగా నిమగ్నమైపోయాను. ఎవరో తలుపు తట్టడంతో నేను కాస్త విసుగ్గానే లేచి వెళ్లి తలుపు తీసాను. ఖాకీ దుస్తులు, నెత్తిమీద తెల్ల టోపీ, చేతిలో నాలుగైదు టెలిగ్రామ్‌లు.. చెప్పకనే చెబుతున్నాయి అతనొక టెలిగ్రాం మెసెంజర్ అని.

"కె.శ్రీనివాస్ అంటే మీరేనా?" అడిగాడతను.

"ఆ...నేనే..."

"మీకు టెలిగ్రాం వచ్చింది. ఇక్కడ సంతకం పెట్టండి" అంటూ ఓ టెలిగ్రాం నాకందించి దాంతోపాటే ఇంకో కాగితాన్ని కూడా నాచేతికిచ్చాడు అతను.

నా మనసు పరిపరి విధాల పోయింది. అందులో నా పేరు ఎక్కడుందో చూసుకుని దానికి ఎదురుగా సంతకం పెట్టి ఆ కాగితాన్ని మళ్లీ అతనికి ఇచ్చేసి చొక్కా జేబులో నుండి అయిదు రూపాయల బిళ్ల తీసిచ్చాను.

"థాంక్సండీ" అంటూ వెళ్లి వస్తానన్నట్లు తలూపి వెళ్లిపోయాడు.

'ఎక్కడనుంచబ్బా...' అనుకుంటూ మడతలు విప్పి టెలిగ్రాంలోకి దృష్టి సారించాను.

"మదర్ ఎక్స్‌పైర్డ్... స్టార్ట్ ఎట్‌వన్స్.. రాఘవ" అని వుంది అందులో. టెలిగ్రాంలోని ఆ అక్షరాల్ని చూస్తుంటే నా కళ్లముందు మా అమ్మ రూపం మెదిలింది.

నా కళ్ళు నా ప్రమేయం లేకుండానే చెమ్మగిల్లాయి.

"ఇప్పుడెలా?" అనుకుంటూ నేను పక్క పోర్షన్‌లో వుంటున్న మా హౌస్ ఓనర్ సాంబమూర్తిగారి దగ్గరకెళ్లాను.

విషయం తెలుసుకుని "అరెరె..." అన్నాడాయన.

"ఇప్పుడెలా? ఏం చేస్తే బావుంటుంది?"

"అతను ఎస్‌బిహెచ్ గాజువాక బ్రాంచీలో చేస్తున్నాడిప్పుడు."

ఆయన ఆంతర్యం నాకు అర్థమైంది.

"సరే వెళ్లి అతనికి ఇన్‌ఫాం చేస్తాను" అనేసి మళ్లీ నా రూంలోకి వెళ్లాను. చకచకా డ్రెస్ ఛేంజ్ చేసుకుని ఆ మండుటెండలో వీధిన పడ్డాను.

వీధి మొగలో ఓ ఖాళీ ఆటో కనిపించింది.

అతనికి ఎంత తొందరగా కబురందించగలిగితే అంత మంచిదన్న ఉద్దేశ్యంతో ఆ ఆటోని సమీపించాను.

"వస్తావా?" అడిగాను.

"ఎక్కడికి?" అన్నాడు ఆటోవాలా.

"గాజువాక... స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌కి."

"ఎండ మాడ్చేస్తోంది. మీటర్ మీద ఐదు రూపాయలు ఎక్స్‌ట్రా ఇవ్వండి" అన్నాడు.

'చూడబోతే చదువుకున్నవాడిలా వున్నాడు. ఇదేం కక్కుర్తి బుద్ధో?' అని మనసులో అనుకున్నా ఇంకేం మాట్లాడకుండా ఎక్కి కూర్చున్నాను బేరాలాడుతూ కూర్చునే సమయం కాదు కాబట్టి.



ఓ పావుగంటలో ఆటో గమ్యస్థానం చేరింది. నేను బ్యాంక్‌లో చొరబడి కరెంట్ అకౌంట్స్ కౌంటర్‌లో వున్న ఒక ఉద్యోగి దగ్గరకు వెళ్లి పరిస్థితి వివరించాను.

"అరెరె... అలాగా? అతనివాళ లీవ్ పెట్టాడండీ. బ్యాంక్‌కి రాలేదు" అన్నాడతను.

"మరెలా?" అన్నాన్నేను బిక్కమొహం వేసుకుని.

'మదర్ ఎక్స్‌పైర్డ్, స్టార్ట్ ఎట్ వన్స్' అనే టెలిగ్రాం నా జేబులో వుండి నా మనసునింకా బరువెక్కిస్తూనే వుంది.

"ఆగండి. అతని ఇంటి అడ్రస్ ఎవరికన్నా తెలుసేమో కనుక్కుంటాను" అని నాతో చెప్పి అతను ఇంకెవరి దగ్గరికో వెళ్లాడు.

ఓ రెండు నిముషాల తరువాత తిరిగొచ్చి ప్యూన్ డ్రెస్‌లో వున్న ఒకతనికేసి చూపుతూ "అతనితోపాటు వెళ్లండి. మీకు ఇల్లు చూపిస్తాడు" అన్నాడు.

నేను అతని దగ్గరకు వెళ్లాను.

"ఒక్క నిముషం ఆగండి సార్. నేను మా మేనేజర్‌గారితో చెప్పి వస్తాను" అని అతను నన్నక్కడ నిలుచోబెట్టి మేనేజర్‌గారి ఛాంబర్‌లోకి వెళ్లొచ్చాడు.

"పదండి వెళ్దాం"

నేను 'అలాగే' అన్నట్లు తలూపి బయటకు నడిచాను.

"ఆటోలో వెళ్దామా?" అడిగాను అతను బయటికొచ్చాక.

"ఇల్లు దగ్గరే. కావాలంటే నడిచి కూడా వెళ్లవచ్చు" అన్నాడతను.

"ఫర్వాలేదులే. ఆటోలో వెళ్దాం" అంటూ అటుగా పోతున్న ఓ ఖాళీ ఆటోని కేకేసాను.

ఇద్దరం ఎక్కి కూర్చున్నాక అతను డైరెక్షన్ ఇస్తుండగా ఆటో ఓ నాలుగైదు సందులు తిరిగి అతని ఇంటి ముందు ఆగింది.

"ఇదే దిగండి" అన్నాడు నాతోపాటు వచ్చిన ప్యూను.

గేటు దగ్గరికి చేరేసి వుంది. కానీ తీరా తోసుకుని లోపలికి వెళ్లి చూసేసరికి ఇంటి తాలూకు మెయిన్ డోర్‌కి తాళం కప్ప వేళ్లాడుతూ మమ్మల్ని వెక్కిరించింది.


"ఎక్కడికో వెళ్లినట్టున్నారు?" అన్నాడతను.

"అవును" అంటూ నిట్టూర్చాను నేను.

కొద్ది క్షణాలు ఏం చేయాలో నాకు పాలుపోలేదు. మనసంతా టెన్షన్‌తో నిండిపోయింది.

తల్లి మరణం అనేది సామాన్యమైన విషయం కాదు కదా.

"ఆ... ఎదురింటి వాళ్లనడిగి చూద్దాం. ఎక్కడికెళ్లారో తెలుస్తుందేమో" అన్నాను నేను అతనితో.




# వైభవం

'చూపుల్తో గుచ్చేసే' స్ట్రక్చర్ ఉన్న రక్షిత మళ్లీ అవకాశాల కోసం ఎదురుచూస్తోంది. ఇడియట్, పెళ్లాం ఊరెళితే, నిజం, లక్ష్మీనరసింహ, ఆంధ్రావాలా వంటి చిత్రాల్లో నటించిన రక్షిత ఇప్పుడు చాలా లావై పోయిందంటున్నారు. ఇండస్ట్రీలోకొచ్చి అనుకున్న టైంకన్నా ఎక్కువ పేరు సంపాదించుకుని ఆ ఆనందంలో డైటింగ్‌కి స్వస్తి చెప్పిన రక్షిత ముద్దుగా ఉండాల్సింది పోయి బొద్దుగా మారిపోయిన రక్షిత కఠినమైన ఎక్సర్‌సైజ్‌లతో శరీరానికి పని చెబుతోంది. ఇప్పుడేమో అటు తమిళం, ఇటు కన్నడ చిత్రాల్లో నటిస్తూనే తనకి మంచి బ్రేక్‌నిచ్చిన తెలుగు సినిమాల్లో పూర్వ వైభవం కోసం చూస్తోంది భామ.

సరే అన్నాడతను.

"అబ్బే ఎక్కడికి వెళ్లారో తెలీదండీ'' అనేసారు వాళ్ళు తీరా మేము వెళ్లి అడిగాక. నాకు ఉసూరు మనిపించింది.

మండుటెండలో ఆటోకి దాదాపు అరవై రూపాయలు ఖర్చు పెట్టి ఎంతో శ్రమకోర్చి వస్తే అతను ఇంట్లో లేకపోవడం నాకెంతో బాధగా అనిపించింది.

"సరే నేను కాసేపు ఇక్కడే ఎదురుచూస్తాను. మీరింక వెళ్లండి. ఒకవేళ పొరపాటున అతను కనుక బ్యాంకుకు వస్తే విషయం చెప్పండి'' అని అతన్ని పంపించివేసాను. కాస్త నీడగా వున్న ప్రదేశాన్ని సెలెక్ట్ చేసుకుని వాళ్ల ఇంటికేసే చూస్తూ నిలబడ్డాను. ఎండ వేడికి ఒళ్లంతా ఉడికిపోతున్నట్లుగా వుంది. చెమటలు ధారాపాతంగా కారిపోతున్నాయి. గొంతు పిడచకట్టుకుపోతూ వుంది.

అసలింతకీ వాళ్లెక్కడికి వెళ్లారో? ఇప్పుడిప్పుడే వస్తారో రారో? ఎంతసేపు ఇలా నిలబడాలో?

ఓ అరగంట అలా నిలబడేసరికి ప్రాణం విసుగెత్తిపోయి ఇంక వెళ్లిపోదాం అని కూడా అనిపించింది నాకు. కానీ ఎలాగో కంట్రోల్ చేసుకున్నాను. విసుగును తరిమి కొట్టాను. అలా మరో పావుగంట గడిచాక ఆ ఇంటిముందు ఓ ఆటో ఆగింది. అందులోంచి భార్యాభర్త, ఇద్దరు పిల్లలు క్రిందకు దిగారు.

అతను ఆటో అతనికి ఫేర్ చెల్లిస్తుంటే నేను పరుగు పరుగున అక్కడికి వెళ్లి అతన్ని అడిగాను "కె.శ్రీనివాస్ అంటే మీరేనా?''

"ఆ..నేనే. మీరెవరు?'' అన్నాడు అతను.

"కాసేపు ఆటోను ఉండమనండి'' అన్నాను నేను.

"ఎందుకూ?'' అతను ఆశ్చర్యంగా చూసాడు.

"చెప్తాను. రాఘవ అంటే ఎవరు?''

"మా తమ్ముడే. ఏం?'' అన్నాడు అతను.

"మీరు మహారాణి పేట బ్రాంచ్ నుంచి గాజువాక బ్రాంచ్‌కి ట్రాన్స్‌ఫర్ అయినట్టు, మీరు ఇల్లు మారినట్టు మీ తమ్ముడికి తెలియదా?'' అడిగాను నేను అసలు సంగతి చెప్పకుండా.

"తెలీదు. లెటర్ రాద్దామనుకుంటూనే నెగ్లెట్ చేస్తూ వచ్చాను. అది సరే ఈ వివరాలన్నీ ఎందుకడుగుతున్నారు?'' అతను మరింత ఆశ్చర్యంగా చూస్తూ.

అప్పటికింకా అతని భార్య కూడా అక్కడే వుంది. ఆమె కూడా ఆశ్చర్యంగా చూసింది నావైపు.

వాళ్లొచ్చిన ఆటో కూడా ఇంకా అక్కడే వుంది. ఆ ఆటోవాలా కూడా కుతూహలంగా వింటున్నాడు మా సంభాషణంతా.

"నా పేరు కూడా కె.శ్రీనివాసే. ఇంతకు ముందు మీరు మహారాణిపేటలో సాంబమూర్తిగారింట్లో ఉండేవారు కదా. ప్రస్తుతం నేను కూడా అదే పోర్షన్‌లో వుంటున్నాను. హియరీజె బ్యాడ్ న్యూస్ ఫర్ యూ'' అంటూ నా జేబులోంచి టెలిగ్రాం బైటికి తీసి ఎంతో బాధపడుతూ అతని చేతికందించాను.

దానిలోని సమాచారం చూస్తూనే అతను "అమ్మా'' అని బిగ్గరగా రోదిస్తూ రెండు చేతులతో ముఖం దాచుకున్నాడు.

"మీరు ఇదే ఆటోలో వెళ్లిపొండి. లీవ్ లెటర్ రాసిస్తారేమో నా చేతికివ్వండి. మీ బ్యాంక్‌లో ఇచ్చేసి వెళ్తాను'' అన్నాను అతను ఏడవడం కాస్త తగ్గించిన తరువాత.

విషయం అర్థమైపోవడంతో అప్పటికే అతని భార్య కూడా ఏడవడం ప్రారంభించింది. అమ్మా నాన్నా ఏడుస్తున్నారని కాబోలు వాళ్ల పిల్లలిద్దరూ కూడా ఏడ్వసాగారు.

"చాలా థేంక్స్ శ్రీనివాస్‌గారూ. ఈ ఎండలో ఎంతో శ్రమపడి ఈ టెలిగ్రాం నాకందించారు. మీరు చెప్పినట్లే మేం ఇదే ఆటోలో వెళ్లిపోతాం'' అంటూ చేతులు జోడించాడు అతను.

"ఇట్సాల్‌రైట్ శ్రీనివాసరావుగారూ. అన్నట్లు లీవ్‌లెటర్ ఇస్తారా?'' అన్నాను నేను.

"అవసరం లేదులెండి. ఇప్పటికే నా గురించి ఎంతో శ్రమ పడ్డారు మీరు. పలాస చేరుకున్నాక నేను అక్కడ్నించి మా బ్రాంచ్ మేనేజర్‌కి ఫోన్ చేస్తానులెండి'' అన్నాడతను.

వాళ్లు అదే ఆటోలో ప్రయాణమై వెళ్లిపోయేవరకూ అతనికి ఓదార్పు మాటలు చెబుతూ అక్కడే వుండి, తరువాత తృప్తినిండిన మనసుతో నేను నా రూమ్‌కి చేరుకున్నాను. ఓ ఏడాది క్రితం నేను ఆఫీసు పనిమీద ఢిల్లీ వెళ్లి, ఎలాగూ ఇంత దూరం వచ్చానుకదాని ఆ చుట్టుప్రక్కల చూడదగ్గ ప్రాంతాలన్నీ చూసేసి అనుకున్నదానికన్నా నాలుగు రోజులు ఆలస్యంగా ఇల్లు చేరుకున్నాను. సరిగ్గా నేను టూర్‌లో ఉన్నప్పుడే విజయనగరంలో మా అమ్మ చనిపోతే నేనెక్కడున్నానో తెలియక నాకు ఆ మెసేజ్ అందజేయలేకపోయారు మావాళ్ళు. ఫలితంగా నేను మా అమ్మను కడసారిగా చూసుకునే అదృష్టాన్ని కోల్పోయాను. ఆ బాధ ఇప్పటికీ నా గుండెను తొలుస్తూనే వుంటుంది. కాసేపు ఎండలో మాడితేనేం? ఓ ఎనభై రూపాయలు ఆటోకి ఖర్చయితేనేం? అలాంటి బాధ నుండి మరో వ్యక్తిని తప్పించగలిగానుకదా.

• అందుకే... అందుకే అంత తృప్తిగా అనిపించింది నాకు.

★

